**ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం**

**వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం**

**వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.**

**బులెటిన్ నెం. XXXII/90/2021**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 13.11.2021 (శనివారం) నుండి 17.11.2021 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

## గత మూడు రోజుల వాతావరణం:

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో వాతావరణం ప్రధానంగా పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 27-32 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 11-24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

## రాబోవు ఐదు రోజుల వాతావరణం:

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 30-35 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18-23 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాష్ట్రంలో నీటి వసతి గల ప్రాంతాలలో యాసంగిలో శనగ, ఆవాలు మరియు కుసుమ పంటలను నవంబర్ 15 వరకు, వేరుశనగ పంటను దక్షిణ తెలంగాణ మండలంలో నవంబర్ 30 వరకు, జొన్న మరియు ప్రొద్దుతిరుగుడు పంటలను డిసెంబర్ 30 వరకు విత్తుకోవచ్చును.
- రాబోవు ఐదు రోజులలో వర్షపాత సూచనలున్నందున, కల్లంలో వున్న దాన్యాన్ని టార్పాలిన్ తో కప్పాలి లేదా సురక్షిత ప్రదేశానికి చేర్చాలి.
- పంట దిగుబడులను మార్కెట్ కి తరలించడం వాయిదా వేయాలి.

### మొక్కజొన్న

- రబి మొక్కజొన్నలో కత్తెర పురుగు ఆశించినట్లుగా గమనించడమైనది. నివారణకు,
  - విషపు ఎర తయారు చేసుకోవడానికి గాను 10 కిలోల వరి తవుడులో 2 కిలోల బెల్లంను కలిపి 2-3 లీ నీటిని చేర్చి సుమారు 12 గంటల పాటు పులియనిచ్చి మరుసటిరోజు 100 గ్రా. థైడికార్బ్ ను కలుపుకొని ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండలుగా చేసి మొక్క సుడులలో వేసుకోవాలి.
  - ఎమమేక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా థైమేమిథాక్సాన్ 9.5% + లామ్డసైహలోత్రిన్ 12.6% - 0.5మి.లీ. లేదా క్లోరాన్ట్రినిలిప్రోల్ 0.3 మి.లీ. లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

### కంది

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో ఫైటోఫ్థోరా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట వ్యాప్తి నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడపాలి.
- ఆకుమచ్చ తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ఆకుచుట్టు పురుగు, మారుక మచ్చల పురుగు మరియు శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,

  **ఆకుచుట్టు పురుగు**

  – 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **మారుక మచ్చల పురుగు**

  – 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

  **శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**

  – శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.

  – శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.

  – పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.

## వేరుశనగ

- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు నివారణకు 1 గ్రా. టేబ్యుకొనజోల్ మందును కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి.
- వేరుశనగలో మొదలు కుళ్ళు తెగులు గమనించినట్లైతే, నివారణకు 2 గ్రా. కార్బండజిమ్ + మ్యాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళు తడిచేలా పోయాలి.

## కూరగాయలు

- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- వంగలో కొమ్మ మరియు కాయతొలుచు పురుగు గమనించడమైనది. నివారణకు,

  – లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు యొక్క ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.

  – పురుగు సోకిన కొమ్మలను త్రుంచి నాశనం చేయాలి.

  – 2 మి.లీ. ప్రోఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారి చేయాలి.
- మిరపలో కోయినోఫోర కొమ్మకుళ్ళు తెగులు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 3 గ్రా. పైరాక్లోస్ట్రోబిన్ + మెటిరామ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## బత్తాయి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో బత్తాయిలో పూత, పిందె, కాయలు రాలే అవకాశం ఉన్నది. నివారణకు 100 గ్రా. కార్బండజిమ్ మరియు 1.5 గ్రా. ప్లానోఫిక్స్ మందును 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- బత్తాయిలో మంగును కలుగచేసే నల్లి నివారణకు 1 మి.లీ. స్పైరోమెసిఫెన్ లేదా 3 మి.లీ డైకోఫాల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

## జామ

- అధిక వర్షాల వలన జామలో ఎండు తెగులు ఆశించే అవకాశం ఉన్నది కావున వర్షపు నీరు మొక్కల మొదళ్ళ దగ్గర నిల్వ ఉండకుండ చూసుకోవాలి మరియు నివారణకు మొక్క మొదళ్ళలో 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి మొదళ్ళు తడిచేలా పోయాలి.

## పశుపోషణ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కోళ్ళలో కొక్కెర తెగులు సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.
- గొర్రెలలో చిటుకు, మశూచి వ్యాధి మరియు PPR
- ఆవులు మరియు గేదేలలో గొంతువాపు వ్యాధి, గొంతు మరియు గాలికుంటు వ్యాధి, సోకుటకు అనుకూలం వీటి నివారణకు, టీకాలు వేయించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231